నమస్తే తెలంగాణ
నిపుణ III
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
ఆదివారం 5 నవంబర్ 2023

శాశ్వత న్యాయ వ్యవస్థను, జ్యూరీ విధానాన్ని ప్రవేశపెట్టినవారు?	సంచార న్యాయస్థానాలు, కోర్ట్ ఆఫ్ రికార్డ్‌లను ఏర్పాటు చేసినవారు?	మూడో పానిపట్టు యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?	మూడో పానిపట్టు యుద్ధం ఎవరెవరి మధ్య జరిగింది?
వారెన్ హేస్టింగ్స్	కారన్ వాలీస్	1761	పీష్వాలకు, అహ్మద్ షా అబ్దాలికి

ఒక చక్రీయ రాంబస్‌లోని వృత్తం, చతుర్భుజ వైశాల్యాల నిష్పత్తి ?

రేఖాగణితం - Geometry

29 అక్టోబర్ తరువాయి

40. ఒక త్రిభుజ శీర్షాల నుండి ఎదుటి భుజాలకు గీచిన లంబరేఖల మిళిత బిందువు (DIETCET-2008)
1) అంతరవృత్త కేంద్రం
2) పరివృత్త కేంద్రం
3) గురుత్వ కేంద్రం
4) లంబ కేంద్రం

సమాధానము :
(4) లంబ కేంద్రం

41. అర్ధవృత్తంలోని కోణం (DIETCET-2007)
1) 180^0 2) 270^0
3) 360^0 4) 90^0

సమాధానము :
(4) 90^0

42. నిరూపణ గాని, వివరణ గాని అవసరం లేని సత్య ప్రవచనాలుగా రూపొందించబడ్డ వాటిని ఇలా పిలుస్తారు. (DSC II-2008)
1) సిద్ధాంతాలు 2) నిర్వచిత పదాలు
3) స్వీకృతాలు 4) అనిర్వచిత పదాలు

సమాధానము :
(3) స్వీకృతాలు

43. క్రిందివానిలో బిందు సౌష్ఠవం గల సమతల పటం (DSC II-2008)
1) చతుర్భుజం
2) త్రిభుజం
3) దీర్ఘ చతురస్రం
4) సమలంబ చతుర్భుజం

సమాధానము :
(3) దీర్ఘ చతురస్రం

44. ఒక చక్రీయ రాంబస్ నందలి వృత్తము మరియు చతుర్భుజ వైశాల్యాల నిష్పత్తి (DSC II-2008)
1) 7:22 2) 22:7
3) 11:7 4) 7:11

సమాధానము :
(3) 11:7
రాంబస్ చక్రీయం అయిన అది చతురస్రం అగును
వైశాల్యాల నిష్పత్తి
$= \pi r^2 : a^2$
$= \pi\left(\sqrt{2}a/2\right)^2 : a^2$
$= (22/7)\times(2a^2/4) : a^2$
$= 11:7$

45. ఈ క్రింది ప్రవచనాలలో సత్యప్రవచనం (DSC II-2008)
1) ప్రతి సమాంతర చతుర్భుజం ఒక దీర్ఘచతురస్రం
2) ప్రతి దీర్ఘచతురస్రం ఒక సమాంతర
3) ప్రతి దీర్ఘ చతురస్రం ఒక సమ చతుర్భుజం
4) ప్రతి చతురస్రం ఒక దీర్ఘ చతురస్రం

సమాధానము :
(4) ప్రతి చతురస్రం ఒక దీర్ఘ చతురస్రం

46. ఒక చాపము తన ఏకాంతర వృత్తఖండంలో 45^0 కోణం చేస్తుంది. అయిన ఆ చాపానికి అనురూపంగా ఉండే అధిక చాపము వద్ద చేయు కోణం (DSC II-2008)
1) 270^0 2) 100^0
3) 50^0 4) 130^0

సమాధానము :
(1) 270^0

47. ABCDసమాంతరచతుర్భుజంలో $\angle A, \angle B$ ల కోణసమద్విఖండన రేఖల ఖండన బిందువు P అయిన $\angle APB$ విలువ డిగ్రీలలో (DSC II-2008)
1) 65^0 2) 180^0
3) 45^0 4) 90^0

సమాధానము :
(4) 90^0

48. ΔABC లో ABరేఖ D వరకు పొడిగించబడినది. BC=BE అయ్యేలా ACపై E బిందువు గుర్తించబడింది. BC=BE=AE అయిన $\angle DBE =$ (DSC II-2008)
1) $3\angle ABC$ 2) $3\angle AEB$
3) $3\angle C$ 4) $3\angle A$

సమాధానము :

49. ΔABC లో A,B,C ద్వారా వరుసగా BC,CA,AB లకు గీయబడిన సమాంతర రేఖలచే ΔPQR ఏర్పడింది. BC మరియు PRల మధ్య సంబంధం. (DSC II-2008)
1) PR=1/4(BC) 2) BC=1/4(PR)
3) PR=1/2(BC) 4) BC=1/2(PR)

సమాధానము :
(4) BC=1/2(PR)

50. ΔABC లో AB=AC మరియు BCని P వరకు పొడిగించిన ఈ క్రింది వానిలో సత్యమైనది. (DSC II-2008)
1) PB=PC 2) PB=AB
3) PC>PB 4) PB>PC

సమాధానము :
(4) PB>PC

51. సీత ఎడమ చెవి రింగు మరియు కుడి చేతి గాజులు (DSC II-2006)
1) సర్వసమానాలు
2) సరూపాలు
3) సర్వసమానాలు మరియు సరూపాలు
4) సమానాలు



సమాధానము :
(2) సరూపాలు

52. ΔABC లో AB=BC=AC ఈ త్రిభుజంలో (DSC II-2006)
1) O,G బిందువులు మాత్రమే ఏకీభవిస్తాయి
2) O,G,S బిందువులు ఏకీభవిస్తాయి
3) O,G,S,I బిందువులు ఏకీభవిస్తాయి
4) సమానములు

సమాధానము :
(3) O,G,S,I బిందువులు ఏకీభవిస్తాయి

53. ఒక గాజులో ఒక చెవిరింగును పరస్పరం ఒక బిందువు వద్ద అంతరంగా తాకునట్లు అమర్చిరి. అప్పుడు ఏర్పడిన పటం యొక్క సౌష్ఠవాక్షాల సంఖ్య (DSC II-2006)
1) 2 2) 3
3) అనంతం 4) 1

సమాధానము :
(4) 1

54. ఒక వృత్త జ్యాకు లంబంగా ఉన్నట్టి వ్యాసము ఆ జ్యాను..... చేయును. (DSC II-2004)
1) ఎటువంటి ఖండన చేయదు
2) సమద్విఖండన
3) ఖండన
4) ద్విఖండన

సమాధానము :
(2) సమద్విఖండన

55. క్యారంబోర్డు స్ట్రైకర్ కు గల సౌష్ఠవాక్షముల సంఖ్య (DSC II-2006)
1) అనంతం 2) 1
3) 2 4) 3

సమాధానము :
(1) అనంతం

56. ABCD ఒక చతుర్భుజం $\angle A, \angle B$ ల సమద్విఖండన రేఖల ఖండన బిందువు 'P' అయిన APB = (DSC II-2006)
1) $\angle A = \angle B$
2) $2[\angle C + \angle D] = \angle APB$
3) $\angle C + \angle D = 2\angle APB$
4) $\angle C + \angle D = \angle APB$

సమాధానము :
(3) $\angle C + \angle D = 2\angle APB$

57. ఒక త్రిభుజం యొక్క రెండు బాహ్యకోణ సమద్విఖండన రేఖలు, మిగిలిన మూడవ అంతరకోణ సమద్విఖండన రేఖ యొక్క మిళిత బిందువు (DSC I-2003)
1) అంతర కేంద్రం 2) లంబకేంద్రం
3) బాహ్య కేంద్రం 4) గురుత్వ కేంద్రం

సమాధానము :
(3) బాహ్యకేంద్రం

బీవీ రమణ
డైరెక్టర్, ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

గాలిలోని కాలుష్యం	ప్రభావం (కలిగే వ్యాధులు)
కార్బన్‌డైఆక్సైడ్	తలనొప్పి, వికారం, బద్ధకం
కార్బన్‌మోనాక్సైడ్	శ్వాసక్రియలో ఆక్సిజన్ రవాణకు ఆటంకం, గుండె జబ్బులు
హైడ్రోజన్ ఫ్లోరైడ్	శ్వాసకోశ, దంతవ్యాధులు
హైడ్రోజన్ సల్ఫేడ్	పక్షవాతం, తలనొప్పి, శ్వాసకోశ వ్యాధులు
లెడ్ (సీసం)	మానసిక వ్యాధులు, రక్తహీనత, మూత్రపిండ వ్యాధులు
దుమ్ము, ధూళి	కండ్ల మంటలు, ఎలర్జీ, సిలికోసిస్
ఓజోన్	శ్వాసకోశ వ్యాధులు
హైడ్రోజన్‌సైనైడ్	గొంతు ఎండిపోవడం
హైడ్రోజన్ క్లోరైడ్	శ్వాసకోశ వ్యాధులు
పాదరసం	మినీమాటా
నూలు,టెక్స్‌టైల్	వైట్ లంగ్
పెట్రోలు బంకులు	తలనొప్పి, తల తిరగడం
రాతినార	ఆజ్‌బెస్టాసిస్
పాస్ఫరస్	ఫాసీజా